క్లుప్తంగా

దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా రమేశ్‌బాబు


డీఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న రమేశ్‌బాబు

దేవరకొండ : ఆర్టీసీ డిపో మేనేజర్‌గా తల్లాడ రమేశ్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన రాజీవ్ ప్రేమ్‌కుమార్ మే 31న పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి మిర్యాలగూడ డిపో మేనేజర్ పాల్ ఇన్‌ఛార్జ్ డీఎంగా వ్యవహరించారు. తాజాగా కరీంనగర్‌లో అసిస్టెంట్ వర్క్ మేనేజర్‌గా పనిచేసిన రమేశ్‌బాబు ప్రమోషన్‌తో బదిలీపై దేవరకొండకు వచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

ముత్తినేని వీరయ్యకు సన్మానం


వీరయ్యను సన్మానిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా ముత్తినేని వీరయ్య బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం పలువురు నాయకులు ఆయనను సన్మానించారు. సన్మానించిన వారిలో మిర్యాలగూడకు చెందిన జిల్లా కాంగ్రెస్ స్టార్ క్యాంపియన్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్, రమేశ్, నాగరాజు ఉన్నారు.

బంగారం రుణాలు మాఫీ చేయాలి

మిర్యాలగూడ టౌన్ : రైతులు బంగారం కుదువపెట్టి తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదగోని మహేష్ గౌడ్ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. ఒక వైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీసుకున్న అప్పులు తీర్చకపోవడంతో బ్యాంకుల్లో పాసు బుక్‌లతో పాటు వాటికి షూరిటీగా బంగారం పెట్టుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం కోసం బంగారం కుదవబెట్టి అప్పులు తీసుకున్నందున వాటిని కూడా ప్రభుత్వం మాఫీ చేయాలని కోరారు.

విద్యార్థిని భావనకు ఎమ్మెల్యే అభినందన


భావనను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా : ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గేట్ ఫలితాల్లో హాలియా పట్టణానికి చెందిన మిట్టపల్లి లవకుమార్, సరిత దంపతుల కుమార్తె భావన ఆలిండియా 130 ర్యాంకు సాధించింది. బుధవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి హాలియా పట్టణంలో భావనను ఆయన శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు యడవెల్లి నరేందర్‌రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, శ్రీనివాస్, నాయకులు పిల్లి ఆంజనేయులు, ఈదయ్య పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కకు వినతి


మంత్రి సీతక్కతో చింతపల్లి నాయకులు

చింతపల్లి : గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి విన్నవించారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నర్సింహారెడ్డి, అంగిరేకుల గోవర్ధన్, రవి, మల్లేష్, శ్రీను ఉన్నారు.

డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం


రాంజీని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చింతపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాల తెలుగు అధ్యాపకులు రాంజీ డాక్టరేట్ పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం పాఠశాల సిబ్బంది ఆయనను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రయీా మున్నిసాబేగం, ఉపాధ్యాయులు ఆంజనేయులు, నితీష్‌కుమార్, విజయ్‌కుమార్ ఉన్నారు.

ముఖం చాటేసిన వరుణుడు

- వాడుతున్న పత్తి మొలకలు
- ఆందోళనలో రైతులు
- సాగుకు నోచని వేలాది ఎకరాలు


సరిగా మొలవని పత్తి చేను


సరిగా విచ్చుకోని పత్తి మొలక

పెద్దవూర : గత నెలలో కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు వేశారు. మండలంలో మొత్తం 25వేల ఎకరాలకు పైగా భూమి సాగులో ఉండగా గత ఇరవై రోజుల క్రితం కురిసిన మోస్తారు వర్షానికి మండలంలో 5వేల ఎకరాలకు పైగా పత్తి విత్తనాలు వేశారు. అదును పోతే రాదని, పదును సైతం పోతుందని రైతులు అధిక కూలీలు చెల్లించి విత్తనాలు వేయించారు. మండలంలోని బట్టుగూడెం, తుంగతూర్తి, పెద్దగూడెం, రామన్నగూడెం, పొట్టివానితండా, నాయినవానికుంటతండా, గర్నెకుంట, వెల్మగూడెం, బసిరెడ్డిపల్లి, కొత్తలూరు, తమ్మడపల్లి, శిర్సనగండ్ల, పులిచర్ల, ఊట్లపల్లి, పర్వేదుల తదితర గ్రామాల్లో ఎర్ర చేలలో పత్తి విత్తనాలు వేశారు. కాని అప్పటి నుంచి వరుణుడు ముఖం చాటేయడంతో పత్తి మొలకలు వాడుతున్నాయి. ఆలస్యంగా వేసిన పత్తి విత్తనాలు చాలా వరకు మొలకెత్తలేదు. మొలకెత్తినా అవి పత్తి గింజ విప్పుకోకుండానే ఎండిపోతున్నాయి. వేసవిని తలపిస్తున్న ఎండలకు మొక్కలు వాడు బడుతున్నాయి. దీంతో మొక్కలు పెరిగే పరిస్థితి లేదు. పదునయ్యే వర్షం కురిసి, వాతావరణం మారితేనే గాని పంటలు సాగు చేసే పరిస్థితిలో రైతులు లేరు. ప్రతి రోజూ వర్షం కోసం రైతులు మొక్కని దేవుడు లేడు, చేయని పూజలు లేవు. అయినా వరుణదేవుడు కరుణించడం లేదు.

ఎకరాకు రూ.6వేల ఖర్చు

చాలీచాలని వర్షం కురిసినా రైతులు అప్పటికే వానాకాలం సాగు కోసం సిద్ధం చేసుకున్న భూముల్లో పత్తి విత్తనాలు వేశారు. ఇప్పటికే ఎకరా భూమిని కల్టివేటర్ వేయటానికి రూ.1200లు, అరకకు రూ.1000లు, పత్తి విత్తనాలకు రూ.2400లు, కూలీలకు రూ.1500లు కలిపి రూ.6వేలకు పైగా ఖర్చు చేశారు. వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

వర్షం కోసం ఎదురుచూపులు

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలన్నర రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సరైన వర్షం పడలేదు. అప్పటికే భూములను సిద్ధం చేసుకున్న ఎర్ర భూముల్లో తప్ప చాలా గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు వేయలేదు. ఎప్పుడు వర్షం కురుస్తుందా.. ఎప్పుడు విత్తనాలు వేయాలా అని రైతులు సిద్ధంగా ఉన్నారు. ప్రతిరోజు సాయంత్రం సమయాల్లో దట్టమైన మబ్బులతో మేఘామృతం కావడం, అప్పుడే వర్షం కురుస్తుందన్నట్లుగా వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో రైతులు వర్షం వస్తుందని ఆశ పడటం, తర్వాత ఈదురుగాలులతో మేఘాలు తేలిపోవడంపరిపాటిగా మారిపోయింది. ఇలాగే మరో పది, పదిహేను రోజులు వర్షాలు కురవక పోతే వేసిన పత్తి చేలన్నీ ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. ఇప్పటివరకు పత్తి విత్తనాలు వేయని రైతులు తర్వాత వర్షాలు పడితే ఏ పంటలు వేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.

వరుణుడు కరుణిస్తేనే బతుకు



గత ఇరవై రోజుల క్రితం కురిసిన వర్షానికి 5ఎకరాల్లో పత్తి విత్తనాలు వేశాను. ఎకరాకు రూ.6వేలకు పైగా పెట్టుబడి అయ్యింది. విత్తనాలు విత్తిన నాటి నుంచి ఇప్పటివరకు వర్షాలు పడలేదు. సరైన పదును లేకపోవడంతో చాలా గింజలు మొలవలేదు. మొలిచిన మొక్కలు వేసవిని తలపిస్తున్న ఎండలకు వాడుతున్నాయి. ఎం చేయాలో పాలుపోవడం లేదు. వరుణుడు కరుణిస్తేనే మాకు బతుకులు.

– కత్తి వెంకట్‌రెడ్డి, మునలమ్మచెట్టు తండా

గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి


నిడమనూరు : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, దాత కేశవరెడ్డిలను సన్మానిస్తున్న గ్రామస్తులు

నిడమనూరు : గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుంటిపల్లిలో ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి మామ మేరెడ్డి కేశవరెడ్డి తన హిమాచల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి రూ.20లక్షలను సీసీ రోడ్ల నిర్మాణానికి కేటాయించారు. బుధవారం ఆ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి దాతలు, నాయకులు సహకరించి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిధులకు తోడు దాతల సహకారం ఉంటే ఎంతో తొందరగా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. పార్వతీపురం గ్రామంలో కాలనీలుగా ఉండి వేరే గ్రామ పంచాయతీలో ఉన్న వాటిని పార్వతీపురం గ్రామ పంచాయతీలో కలపాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాత మేరెడ్డి కేశవరెడ్డిని, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యకమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, యడవెల్లి రంగశాయి రెడ్డి, మేరెడ్డి కేశవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, నందికొండ మట్టారెడ్డి, మేరెడ్డి వెంకట్రామల్, చిన వీరయ్య, ముంగిశివమారయ్య, నూకల వెంకటరెడ్డి, అంకతి వెంకటరమణ, షిరిశాల మల్లేష్, కృష్ణయ్య, బొల్లం బాలయ్య తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు మండలి చైర్మన్ పరామర్శ


వెంకట్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని తాళ్ల వీరప్పగూడెం మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు తల్లి లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డిలు బుధవారం గ్రామానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి బావ కందుల వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. వారి వెంట డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ జెడ్పీటీసీ ఆంగోతు లలిత హాతీరాంనాయక్, నాయకులు సోము సైదిరెడ్డి, శ్రీనునాయక్, సత్యనారాయణ, నర్స య్య, శ్రీధర్, పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ఆర్థిక పరిపుష్టి


గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తద్వార ఆర్థిక పరిపుష్టి సాధించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. నాబార్డ్, ట్రైకార్ సంస్థల ఆధ్వర్యంలో దేవరకొండ మండల పరిధిలోని మర్రిచెట్టుతండాలో మైత్రి ఉత్పత్తిదారుల సంఘం గోదాం నిర్మాణ భూమి పూజకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.ఆగస్టు 15 నాటికి ఏక కాలంలో రూ.2లక్షలలోపు రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా మేనేజర్ వినయ్‌కుమార్, శ్రీనునాయక్, కొర్రరాంసింగ్, తిప్పర్తి రుక్మారెడ్డి, సీత్యానాయక్, ఖాజా ఖైరత్‌అలీ, కిన్నెర హరికృష్ణ, దీప్ల, లక్ష్మా, పాండు నాయక్ పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


మిర్యాలగూడ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ బాలాజీనాయక్


తిరుమలగిరి(సాగర్) : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న శ్రీనివాస్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఎన్ఓ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన వెంకటరమణ, సుష్మితలను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించి మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయుడికి బదిలీ అనేది తప్పనిసరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొంగరి సత్యనారాయణ, ఉపాధ్యాయులు బి.సక్రు నాయక్, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సులోచన, విజయలక్ష్మీ, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని కల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఎంఈఓ బాలాజీ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ధీరావత్ బుజ్జిలింగానాయక్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్, మాజీ ఎంపీటీసీ ధనావత్ శారదపాచు నాయక్, లింగానాయక్, వెంకటేశ్వర్లు, నెహ్రూ నాయక్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

అంకిత భావంతో పనిచేసినప్పుడే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుందని హెచ్ఎం శిరీష అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఆమె సన్మానించి మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎక్కడికి వెళ్లినా విద్యార్థుల మనస్సును చూరగొనే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొంగరాల సాగరయ్య, వాసుదేవ, భాను, ఇర్షియాజ్ హమ్జా, పాల్వాయి శ్రీనివాస్, ఈదయ్య, కోటయ్య, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, చంద్రకళ, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

మిర్యాలగూడ టౌన్ : మండలంలలోని కూరియ తండా ప్రాథమిక పాఠశాలలో 13 ఏళ్లుగా పని చేసి బదిలీపై నిడమనూరు మండలం రాజవరం ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయుడు తోట యోగేందర్‌ను తోటి ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎస్‌కె సైదులు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఎక్కడ పని చేసిన పట్టుదలతో పని చేస్తే సమాజంలో మంచి గుర్తింపు అనేది ఉంటుందన్నారు. యోగేందర్ 13 ఏళ్ల పాటు విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, అంగన్‌వాడీ టీచరు నీలా తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు నాణ్యమైన విద్యనందించాలి


పెద్దవూర : కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్న డీఈఓ భిక్షపతి

హాలియా : కేజీబీవీ పాఠశాలో చదువుతున్న విద్యార్థినులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం హాలియా పట్టణంలోని కేజీబీవీ పాఠశాలను డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థినులు, సిబ్బంది హాజరు పట్టిక, వంట గది, భోజనాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులను చదివించి వారి నుంచి సమాధానాలను రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, హైమావతి ఉన్నారు.

హాజరు శాతాన్ని పెంచాలి

పెద్దవూర: ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలలో విద్యార్థుల సంఖ్యను, హాజరు శాతాన్ని పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి(డీఈవో) బొల్లారం భిక్షపతి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలు, అడ్మీషన్ రిజిష్టర్, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థినులకు ఆయా సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. వంట గది పరిసరాలను పరిశీలించి, వర్షాకాలం దృష్ట్యా వంట గది, డైనింగ్ హాల్‌లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట కేజీబీవీ ప్రత్యేక అధికారి జ్యోత్స్న, ఉపాధ్యాయులు సరిత, అరుణ, స్రవంతి, నాగలక్ష్మీ, మంజుల, వరలక్ష్మీ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే తనిఖీ


రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తప్పకుండా సమయ పాలన పాటించానలి ఉదయం 9.30గంటల వరకు కార్యాలయంలో ఉండాలన్నారు. భూ సమస్యలతో వచ్చే రైతుల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్


ప్రమాదబీమా చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కుక్కముడి వీరయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వీరయ్యకు బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో ఆయనకు మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును బుధవారం రవీంద్రకుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, కృష్ణ, వాజిద్ పాష, మైబెల్లి, మురళి, బాలరాజు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు పెంచిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ బుధవారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ గతంలో బీసీ రిజర్వేషన్లు పెంచాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తీర్మానం కూడా చేసిందన్నారు. ఎన్నికలు ముగిసి ఆరునెలలు దాటినప్పటికీ నేటి వరకూ బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ స్పష్టత ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పాలక ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తుందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఈ సంఘం నాయకులు ఆర్లపూడి శ్రీను, రాయంచు నర్సింహ, చిలకల మురళియాదవ్, నరేష్, గంగాధర్, హరి గౌడ్, నవీన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి 'అమ్మ మాట- అంగన్‌వాడీ బాట'

మిర్యాలగూడ టౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు ×అమ్మ మాట-అంగన్‌వాడీ బాట¥ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత తెలిపారు. బుధవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ తొలి ఒడి అమ్మ అయితే మలి ఒడి అంగన్‌వాడీ అని అన్నారు. పిల్లలకు ఆరోగ్యం, పౌష్టికాహారం, భద్రత కల్పించే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. మీ పిల్లల భద్రత మా బాధ్యత అనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కలిగించేలా అంగన్వాడీ కేంద్రాలు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

త్రిపురారం : గ్రామాల్లో అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులపై చర్యలకు వెనకాడమని త్రిపురారం మండల ప్రత్యేక అధికారి వందనం శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, గ్రామల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేవిధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకరావాలన్నారు. అనంతరం మండలంలోని సత్యనారాయణ పురంలో పర్యటించి అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ విజయ కుమారి, ఇంచార్జీ ఎంపీఓ రాజేంద్ర కుమార్ పలు శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న మండల ప్రత్యేక అధికారి

విజేత కళాశాలలో జాబ్ మేళా


జాబ్ మేళాలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

మిర్యాలగూడ : పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం టాస్క్, విజేత కళాశాల సంయుక్తంగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ మాట్లాడుతూ హెటిరో లేబరేటరీస్ లిమిటెడ్, సీపీఈఎల్, ఈఎంఆర్‌పీ, జియో రిలయన్స్, శౌర్యా బిజినెస్ సొల్యూషన్ వంటి పలు కంపెనీల ప్రతినిధులు హాజరైన ఈ జాబ్‌మేళాలలో 93 మంది యువతీ, యువకులు పాల్గొన్నారు. ఇందులో 30 మందికి ఆయా కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు లభించాయని, వారికి నియామకపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులు మల్లిఖార్జున్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, నసీరొద్దిన్, శ్రవణ్, జీవన్‌సాయి, సుధీర్, అధ్యాపకులు బాలకృష్ణ, మధు, రమేష్, స్వామినాయక్, ఆఫియా, ప్రణవ్, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించాలి

మిర్యాలగూడ : ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శులు పల్లా భిక్షం, సైదానాయక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఈమేరకు ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫాంలు, దుప్పట్లు అందించలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సంక్షేమ వసతిగృహాల విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వదూద్, జగన్, వీరన్న, వంశీ, మణి, రాజా తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి

అడవిదేవులపల్లి : గ్రామ పంచాయతీ సిబ్బందితోపాటు పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని కోరుతూ బుధవారం ఎంపీడీఓ కరుణాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ కార్మికులు సరైన వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో వాసు, సైదులు, అంజి, పున్నయ్య, వేణు, మధు, నాగరాజు, నర్సింహ్మారావు, బాలకృష్ణ, బంగారమ్మ, సుశీల, వెంకమ్మ పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని వినతి


మిర్యాలగూడ : ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు


పెద్దవూర : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ : కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరావు, లక్ష్మీనారాయణ, బావండ్ల పాండు, జన్నయ్య, గాలయ్య, మందరాజు, గోవర్ధన్, వెంకటయ్య పాల్గొన్నారు.

దామరచర్లలో..

కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని సీఐటీయూ దామరచర్ల మండల కన్వీనర్ బైరం దయానంద్ అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి, జయమ్మ, శ్రీరాములు, నాగయ్య, జోలమ్మ, శారద, మంగమ్మ, శ్రీదేవి, శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

పెద్దవూర : కనీస వేతన చట్టాన్ని అమలు చేసి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్‌కే బషీర్, సీహెచ్ దుర్గయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘటిత, అసంఘటిత అనుబంధ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎస్.సరోజకు వినతిపత్రం అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంజి, వంశి, వెంకన్న, కృష్ణ, లచ్చయ్య, బిక్షమయ్య, వెంకటమ్మ, సత్తెమ్మ, ప్రభాకర్, రామకృష్ణ, ఆర్‌బీ నాయక్ తదతరులు పాల్గొన్నారు.